క్లుప్తంగా

అంతర్జాతీయ వేదిక్ మ్యాథ్స్ పోటీలకు విద్యార్థిని



ప్రశంసా పత్రం, షీల్డ్ అందుకుంటున్న చరిత

నందలూరు (రాజంపేట) : నందలూరు మండలంలోని జ్ఞాన దీప్తి పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న ఆకుల చరిత వేదిక్ మ్యాథమేటిక్స్‌లో అంతర్జాతీయ పోటీలకు ఎంపికైంది. 2023 మార్చి 10వ తేదీన జరిగిన జాతీయస్థాయి వేదిక్ మ్యాథమేటిక్స్‌లో మొదటి బహుమతి, ఏప్రిల్ 28, 2024 ఆదివారం హైదరాబాదులోని కూకట్‌పల్లిలోని ఓ పాఠశాలలో జరిగిన జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జానకీనాథ్, ప్రధానోపాధ్యాయురాలు నిడిగింటి లక్ష్మమ్మ, ఉపాధ్యాయులు కె.వెంకటరమణలు చరితను అభినందించారు.

రామ్‌నగర్‌లో వైఎస్సార్‌సీపీ నేతల విస్తృత ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

రాజంపేట టౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని రామ్‌నగర్‌లో ఆదివారం మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డి, ఆకేపాటి మురళీరెడ్డి ఇంటింటా విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు జగన్ అమలు చేసిన నవరత్నాల పథకాల వల్ల ప్రజలకు చేకూరుతున్న లబ్ధిని వివరించారు. మళ్లీ జగన్ సీఎం అయితేనే రాష్ట్రంలో పేదరికం లేని సమాజ నిర్మాణం సాధ్యం కాగలదని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌ను సీఎం చేసేందుకు ప్రతి ఓటరు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్యేగా ఆకేపాటి అమర్‌నాథరెడ్డిని, ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించాలని ఈసందర్భంగా వారు ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు జెనుగు కృష్ణారావుయాదవ్, కౌన్సిలర్ తంబా సుబ్రమణ్యం, వెంకటేష్, నాగేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి

మదనపల్లె సిటీ: ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని సీతారాం సిత్రాలు సినిమా హీరో లక్ష్మణ్ అన్నారు. ఆదివారం స్థానిక ఇందిరానగర్‌లోని హెల్పింగ్‌మైండ్స్ సంస్థ కార్యాలయంలో రక్తదానంపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రక్తదానం అనేది ప్రాణదానంతో సమానమన్నారు. ఎటువంటి అపోహలు లేకుండా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలన్నారు. గూగుల్ ప్లేస్టోర్‌లో దేశ వ్యాప్తంగా రక్తదాతలుగా నమోదు అవ్వడానికి హెల్పింగ్‌మైండ్స్ సొసైటీ యాప్ రక్తదాతలుగా నమోదు కావాలని కోరారు. సంస్థ వ్యవస్థాపకులు అబూబకర్‌సిద్దిక్ మాట్లాడుతూ వెండితెరపై త్వరలో కనిపించపోతున్న సీతారాం సిత్రాలు యూనిట్‌కు అభినందనలు తెలియజేశారు. సందేశాత్మక చిత్రాలు తీసి యువత మార్పులు వచ్చేలా కృషి చేయాలని తెలిపారు.

మద్యం ప్యాకెట్ల పట్టివేత

పెద్దతిప్పసముద్రం: మండలంలోని సంపతికోట క్రాస్ వద్ద ఎస్‌ఐ రవీంద్రబాబు సిబ్బందితో కలసి నాకాబందీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో సంపతికోటకు చెందిన వెంకట్రమణ (50) అనే వ్యక్తి కర్ణాటక రాష్ట్రం నుంచి అక్రమంగా 96 మద్యం ప్యాకెట్లను తరలిస్తూ పట్టుబడినట్లు ఎస్‌ఐ ఆదివారం పేర్కొన్నారు. నిందితుడిపై కేసు నమోదు చేశామన్నారు.

ప్రయాణికుడికి పర్సు అందజేత

మదనపల్లె సిటీ: మదనపల్లె వన డిపో తిరుపతి–బళ్లారి సర్వీసులో ఓ ప్రయాణికుడు పోగొట్టుకున్న పర్సును ఆదివారం ఆర్టీసీ సిబ్బంది అందజేశారు. తిరుపతికి చెందిన ప్రయాణికుడు ఆనంద్ పర్సు పొరపాటున సీటులో పడిపోయింది. ఇది గమనించిన డ్రైవర్లు మస్తాన్, విసిఎస్ నాయక్‌లు ఆన్ డ్యూటీ కంట్రోలర్ గోపాల్, కానిస్టేబుల్ రాజు తెలియజేశారు. విచారించి ప్రయాణికుడు ఆనంద్‌కు పర్సును అందజేశారు. సిబ్బందిని డీఎం మూరే వెంకటరమణారెడ్డి అభినందించారు.

ఎరువుల వాడకంపై అవగాహన

కడప అగ్రికల్చర్: రైతులకు ఎరువుల వాడకంపై డీలర్లు అవగాహన కల్పించాలని బద్వేల్ వ్యవసాయ సహాయ సంచాలకులు మర్రిపాటి నాగరాజు పేర్కొన్నారు. కడప ఊటకూరు వ్యవసాయ పరిశోధన కేంద్రం, ఆత్మ, వ్యవసాయ పరిశోధన స్థానం ఆధ్వర్యంలో ఎరువులు, పురుగుమందులు, విత్తన డీలర్లకు ఆదివారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏడీ మర్రిపాటి నాగరాజు మాట్లాడుతూ విత్తనాలను తీసుకునే రైతులకు డీలర్లు ఖచ్చితంగా బిల్లులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త లు మానస, హిందుబిందు, వ్యవసాయ డీలర్లు పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్‌తోనే సంక్షేమం సాధ్యం

- వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించండి
- పోలోపల్లె పంచాయతీలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు



వృద్ధ దంపతులకు అభివాదం చేస్తున్న కొరముట్ల



చిట్వేలి : మహిళలకు సంక్షేమం వివరిస్తున్న ఎమ్మెల్యే కొరముట్ల, నాయకులు

చిట్వేలి : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం సాధ్యమని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం పోల్లోపల్లి పంచాయతీలోని బోయపల్లి, బీసీ కాలనీ, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి కొరముట్ల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలో అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వైఎస్ జగన్ ఐదేళ్ల పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని తద్వారా జరిగిన లబ్ధిని ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని, రైల్వేకోడూరు ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నకు కానుకగా ఇచ్చి వైఎస్ జగన్‌ను రెండోసారి ముఖ్యమంత్రి అయ్యేలా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. పేదలు ఆర్థికాభివృద్ధి సాధించాలంటే మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించారు. ప్రచారంలో ఎల్‌వీ మోహన్‌రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కనీస వేతన సవరణ చట్ట సలహా బోర్డు సభ్యులు మలిశెట్టి వెంకటరమణ, ఎంపీపీ చంద్ర, జిల్లా జనరల్ సెక్రటరీ దేవరాజు, సర్పంచ్ చంద్రశేఖర్ రాజు, సావిత్రమ్మ, ఈశ్వరయ్య, రాష్ట్ర ఎస్సీ విభాగం డైరెక్టర్ లింగం లక్ష్మికర్, గుంటి వేదవ్యాస్, ప్రభాకర్, సుధా, వెంకటసుబ్బయ్య, గోవర్ధంవర్మ, మధుసూదన్ రాజు, కృష్ణంరాజు, సుబ్రమణ్యం రాజు, వంశీ, మాధవరాజు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిశ్చితార్థ వేడుకలో కొరముట్ల

పుల్లంపేట : రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ఆదివారం పుల్లంపేట సాక్షి దినపత్రిక మాజీ విలేకరి బాలసుబ్రమణ్యం కుమార్తె నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట ఆకేపాటి శ్రీనివాసులురెడ్డి, సుదర్శన్‌రెడ్డి, పార్థసారథి, వికె మణి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్ఆర్‌సీపీలోకి చేరికలు



ఖాజీపల్లెలో వైఎస్ఆర్‌సీపీలో చేరిన వారితో మిథున్‌రెడ్డి, ఆకేపాటి, మేడా మధుసూదన్‌రెడ్డిలు

- వైఎస్ఆర్‌సీపీలో చేరిన 90 కుటుంబాలు
- పార్టీలోకి ఆహ్వానించిన ఎంపీ మిథున్‌రెడ్డి, ఆకేపాటి, మేడా మధు



మాచుపల్లెలో నాయకులకు పూలమాలతో స్వాగతం పలుకుతున్న దృశ్యం

సిద్దవటం : మండలంలోని వైఎస్ఆర్‌సీపీ రాజంపేట ఎంపీ అభ్యర్థి పి.వి. మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిలు ఆదివారం నిర్వహించిన రోడ్‌షోకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా 90 కుటుంబాల వారు టీడీపీ నుంచి వైఎస్ఆర్‌సీపీలో చేరారు. మండలంలోని మూలపల్లె, సంటిగారిపల్లె, మాచుపల్లి, టక్కోలి, ఉక్కాయపల్లి, శాంతినగర్, ఖాజీపల్లె, డేగనవాండ్లపల్లె, కడపపాయపల్లె, లింగంపల్లె, పి. కొత్తపల్లె, వెంకటయపల్లె, జ్యోతి గొల్లపల్లె, జ్యోతి, వంతాటిపల్లె ఎస్. రాజంపేట, సిద్దవటం, కమ్మపాలెం, జంగాలపల్లె, వెలుగుపల్లె గ్రామాల్లో నాయకులు రోడ్‌షో నిర్వహించారు. ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. శాలినగర్‌లో గజ్జల సీతమ్మగారి చంద్రారెడ్డి, మునిరెడ్డి, రమణారెడ్డి, క్రిష్టారెడ్డి, గజ్జల శంకర్‌రెడ్డి 10 కుటుంబాల వారు టీడీపీ నుంచి వైఎస్ఆర్‌సీపీలోకి చేరడంతో వారికి ఎం.పి. మిథున్ రెడ్డి, ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, మేడా మధుసూదన్ రెడ్డిలు పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే ఖాజీపల్లె గ్రామం నుంచి టీడీపీకి చెందిన దుంపల శేఖర్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, పాల్‌రెడ్డి, నిమ్మకాయల క్రిష్టారెడ్డి, గంగిరెడ్డి, ఓబుల్‌రెడ్డి, పెద్ద ఓబుల్‌రెడ్డి, తోపాటు 50 కుటుంబాల వారు, డేగనవాండ్లపల్లె గ్రామంలో టీడీపీ నుంచి మేకల నరసింహారెడ్డి, మేకల క్రిష్టారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, చిన్న క్రిష్టారెడ్డి, నారపురెడ్డి ఎల్లారెడ్డి, శ్రీరామ్‌రెడ్డి, మేకల రామ్మోహన్‌రెడ్డితోపాటు 30 కుటుంబాల వారు వైఎస్ఆర్‌సీపీలో చేరారు. అనంతరం సిద్దవటంలో వైఎస్ఆర్‌సీపీ సేవాదళ్ మండల కన్వీనర్ క్రిష్ణచైతన్య, ఆసుపత్రి డైరెక్టర్ గోపాలస్వామిలు క్రేన్ సహాయంతో వారికి గజమాల వేశారు. మాచుపల్లిలో మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి వారికి పూలమాల వేసి స్వాగతం పలికారు. మూలపల్లె గ్రామం ప్రారంభమైన రోడ్ షోలో ఆకేపాటి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో నార్త్ అమెరికా వైఎస్ఆర్‌సీపీ ఏపీ ప్రతినిధి పండుగాయల రత్నాకర్, హౌసింగ్‌బోర్డు రాష్ట్ర డైరెక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరిరెడ్డి, జెడ్పీటీసీ శ్రీకాంత్‌రెడ్డి, రైతు విభాగం జిల్లా కార్యదర్శి పల్లె సుబ్బరామిరెడ్డి, మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, సీనియర్ నాయకుడు క్రిష్టారెడ్డి, మండల సేవాదళ్ కన్వీనర్ క్రిష్ణచైతన్య, ఆసుపత్రి డైరెక్టర్ గోపాలస్వామి, ఉప మండలాధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి, యూత్ కన్వీనర్ వావిళ్ల శ్రీనివాసులరెడ్డి, ఎంపీటీసీలు చంద్రశేఖర్‌రెడ్డి శివయ్య, లక్ష్మిరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్‌నూర్, మల్లేశ్వర్ రెడ్డి, పార్టీ నాయకులు కె.వి.సుబ్బయ్య, వల్లిచాన్, రవిశేఖర్‌రెడ్డి, జ్యోతి వెంకటసుబ్బారెడ్డి, చంద్రఓబుల్‌రెడ్డి, నిమ్మకాయల ప్రసాద్‌రెడ్డి, క్రిష్టారెడ్డి, జానకిరామయ్య, జ్యోతి లక్ష్మిరెడ్డి, శివకుమార్‌రెడ్డి, వైట్ వెంకటసుబ్బయ్య, రావుల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

రాయచోటి అర్బన్ : వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు గడికోట శ్రీకాంత్‌రెడ్డి, మిథున్‌రెడ్డిలను గెలిపించాలని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సతీమణి శివలలిత కోరారు. ఆదివారం పట్టణంలోని 20, 21వ వార్డులలో ఆమె స్టేట్ సివిల్ సప్లయ్స్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాష, కౌన్సిలర్లు, వైఎస్ఆర్‌సీపీ నేతలతో ఇంటింటి ప్రచారం చేశారు. డిష్ రెడ్డెన్న వీధి, సాయిరామ్ వీధి, టింకాయ చెట్టు వీధి, నేషనల్ హైస్కూల్ వీధి, సింగపూర్ వీధి, ముస్తఫా మసీదు వీధి, కాకతీయ కళాశాల వీధి, బాలాజీనగర్, ఎన్‌జీఓ కాలనీ, అబ్దుల్‌కలాం వీధి, హనుమాన్‌వీధిలలో ఆమె ప్రచారం చేపట్టారు. ఫ్యాను గుర్తుకు ఓట్లువేసి వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలంటూ కోరారు. ఈ సందర్భంగా ప్రజలు ఎమ్మెల్యే సతీమణికి గజమాలలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ తబ్రేజ్‌ఖాన్, కౌన్సిలర్ వెంకట నరసింహారెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నేతలు రవిరాజు, పఠాన్ ఇంతియాజ్, ఆనంద్‌రెడ్డి, రవీస్‌కేఫ్ మహేశ్వరరెడ్డి, కొలిమి ఆసద్, మాధవరం రమేష్‌రెడ్డి, సైకం రమేష్‌రెడ్డి, హరినాథరెడ్డి, పాదలపల్లె గోపాల్‌రెడ్డి, నాగేశ్వర పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమం

గాలివీడు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం సాధ్యమని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ సుదీప్‌రెడ్డి అన్నారు. ఆదివారం తూముకుంట , కొర్లకుంట, పందికుంట గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని మండల, గ్రామస్థాయి నాయకులతో కలిసి నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిలను అత్యధిక ఓట్లతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ జల్లా పద్మావతమ్మ, వైస్ ఎంపీపీ యదుభూషన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుమ్మా అమర్‌నాథరెడ్డి, సర్పంచ్‌లు ఉమాపతిరెడ్డి, హనుమాన్ నాయక్, బాబాఫక్రుద్దీన్, ఉమా ప్రభాకర్, ఎంపీటీసీలు నవాజ్ అలీ, చంద్రప్రకాష్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, సచివాలయం కన్వీనర్లు ఆంజనేయులురెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు భానుమూర్తిరెడ్డి, ధర్మారెడ్డి, నాగేశ్వారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు సోనీనాయక్, వైఎస్సార్‌సీపీ బీసీ నాయకులు వల్లపు నాగేష్, వైఎస్సార్‌సీపీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట రమణారెడ్డి, వైఎస్సార్‌సీపీ మహిళా అధ్యక్షులు నాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

భక్తితోనే ముక్తికి మార్గం

కలకడ : భక్తి తోనే ముక్తికి మార్గమని, భగవంతుని స్మరించడం, మంచిమార్గంలో ముందుకు సాగడం వ్యక్తుల అభిమతంగా సాగాలని త్రికూటం సారథి స్వామి, ఎంపీపీ శ్రీదేవి అన్నారు. ఆదివారం మండలంలోని గంగాపురం పంచాయతీ షేక్‌ఖాన్‌వంక వడ్డిపల్లి లో నూతనంగా నిర్మించిన శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి ఆలయంలో నూతన విగ్రహాల ప్రతిష్ట మహోత్సవంలో వారు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లండి

– వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి పిలుపు



వైఎస్సార్‌సీపీ నాయకులతో చర్చిస్తున్న ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటిలు

నందలూరు(రాజంపేట) : వైఎస్సార్‌సీపీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టోను ప్రతి గడపకు తీసుకెళ్లాలని రాజంపేట ఎంపీ అభ్యర్థి పీవీ మిథున్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నందలూరు వైఎస్సార్ సర్కిల్‌లో స్థానిక ఆ పార్టీ నేతలతో ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డితో కలిసి భేటి అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి మేలు జరిగేలా మేనిఫెస్టో ఉందని, మేనిఫెస్టోలోని అంశాలను అర్థమయ్యేలా ప్రజలకు వివరించాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండవసారి కూడా ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. గత ఐదేళ్ల పాలనలో జరిగిన సంక్షేమం, పథకాల వల్ల లబ్ధి పొందిన వారు జగనన్నను గుండెల్లో పెట్టుకున్నారన్నారు. ఆ అభిమానమే జగనన్నకు ఆశీర్వాదమన్నారు. కార్యక్రమంలో నార్త్ అమెరికా ఏపీ ప్రభుత్వ ప్రతినిధి పండుగాయల రత్నాకర్, వైఎస్సార్‌సీపీ జిల్లానేత గడికోట ఉషాసుబ్బారెడ్డి, మండలపార్టీ కన్వీనరు అన్నం నాగేంద్ర, నాయకులు గోపిరెడ్డి, ఆకేపాటి జగ్గి, కాపునేతలు అరిగె సోదరులు హరిబాబు, మణి, అరిగెల సౌమిత్రి, పల్లెనాగమోహన్, బీసీనేతలు ఆనాల మధుయాదవ్, చుక్కా వెంకటేశు, మైనార్టీ నేతలు మాజీ ఏజీపీ షేక్ మహమ్మద్‌అలీ, అక్బర్‌ఖాన్, మైనుద్దీన్, మాహబూబ్ బాషా, ఫరూక్, గీతాల నరసింహారెడ్డి, గుజ్జల ఈశ్వరయ్య, మహిళ నేత పల్లె మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీయే కూటమికి బుద్ధి చెప్పండి



ఇర్ఫాన్ నవాబ్

ఓబులవారిపల్లె : టీడీపీ, జనసేన, బీజేపీల ఎన్డీయే కూటమికి ముస్లింలు గట్టిగా బుద్ధి చెప్పాలని వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకులు ఇర్ఫాన్ నవాబ్ పేర్కొన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఎన్నికల ముందు కులాలుమతాల మధ్య వివాదం సృష్టించి రాజకీయంగా లబ్ధి పొందాలనేది బీజేపీ వ్యూహం అన్నారు. ముస్లిం రిజర్వేషన్‌లను రద్దు చేస్తామన్న ఎన్డీయే కూటమికి ముస్లింలు దూరంగా ఉండాలన్నారు. దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కేంద్రంలోని బీజేపీ దోచిపెడుతోందని, పది సంవత్సరాలలో ఒక పరిశ్రమను కూడా స్థాపించకుండా, ఉద్యోగాలు ఇవ్వకుండా యువతకు భారీ నష్టం కలుగజేసిందన్నారు. ఎన్ఆర్‌పీ, సీఏఏ వంటి చట్టాలను తీసుకువచ్చి ముస్లింల హక్కులను కాలరాయాలని కేంద్ర ప్రభుత్వం యత్నించిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ముస్లిం వ్యతిరేక ఎన్డీయే కూటమిని వ్యతిరేకించి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులను, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని, రాష్ట్రానికి మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని ముస్లిం మైనార్టీలను కోరారు.

హామీలన్నీ నెరవేర్చిన ఘనత జగనన్నదే



ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి, మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లి: ఎన్నికలకు ముందు పాదయాత్రలో ఇచ్చిన హామీలను 99శాతం నెరవేర్చి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా చోటు సంపాదించుకున్న జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి, అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని లక్కిరెడ్డిపల్లి–2 పంచాయతీ పరిధిలోని చింతకుంటవాండ్లపల్లె, గంగనపల్లె, అప్పకొండయ్యగారిపల్లె, ఉత్తరమెట్ట హరిజనవాడలలో స్థానిక సర్పంచ్ కాలాడి జనార్ధన్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు రమణమ్మ, కో–ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్‌లతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థి గడికోట శ్రీకాంత్ రెడ్డిని, రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం ఆర్. రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న మాట ఇచ్చాడంటే అమలు చేసి తీరుతాడు అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేశారన్నారు. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరేలా మేనిఫెస్టోను జగనన్న ప్రకటించారన్నారు. చంద్రబాబు మోసపూరిత హామీలను గుప్పించి ఎన్నికల్లో గెలవాలనుకోవడం కుదరదన్నారు. మళ్లీ జగనన్నకే పట్టం కట్టడానికి ప్రజలు సిద్ధమయ్యారన్నారు.

– ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా యువజన అధ్యక్షులు సమరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ కాలాడి ప్రభాకర్ రెడ్డి, సింగల్ విండో ప్రెసిడెంట్‌లు ఎర్రంరెడ్డి, సిద్దక రామచంద్రారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పోలిరెడ్డి సుబ్బారెడ్డి, లక్ష్మీనారాయణ, జగన్ మోహన్ రెడ్డి, శంకర్ నాయుడు, మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, వెంకటనారాయణ, సిద్దక నాగిరెడ్డి, కేశవరెడ్డి, జనార్దన్ రెడ్డి, రమణయ్య, రెడ్డయ్య, మాజీ ఎంపీటీసీలు రాజేంద్ర నాథ్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, శివారెడ్డి, ఉప సర్పంచ్ వేమిరెడ్డి, రాజారెడ్డి, నాయకులు రవిరెడ్డి, కాలాడి వినయ్ కుమార్ రెడ్డి, మెంబర్‌లు కాజా, వరుణ్‌కుమార్, బసయ్య, శ్రీనివాసులు, బీసీ నాయకులు విజయభాస్కర్, రవి, మైనార్టీ నాయకులు చాన్ బాష, మహమ్మద్ రఫీ(గోరా), మాజీ కో–ఆప్షన్ సభ్యులు అజంతుల్లా, సాహెబ్, మక్బుద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

కడప కార్పొరేషన్ : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయని ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజద్‌బాషా అన్నారు. ఆదివారం 14వ డివిజన్‌లోని చంద్రమౌళీ నగర్, 1వ డివిజన్‌లోని మోడమీదపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె. బాబు పి. క్రిష్ణమూర్తి, బండి జకరయ్య, కె. వెంకట రమణ, శివయాదవ్, రామ్మోహన్‌రెడ్డి, రత్నకుమారి, టీపీ వెంకట సుబ్బమ్మ, బి.మరియలు, విజయకుమారి, పాల్గొన్నారు.

బాబు మాటలు నమ్మితే మోసపోతాం

ప్రతి పక్షనేత చంద్రబాబు మాటలు నమ్మితే మోసపోతామని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కె. సురేష్ బాబు అన్నారు. 7వ డివిజన్ శంకరాపురంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బాబును నమ్మి మోసపోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో పులి సునీల్, రాణాప్రతాప్, గంగరాజు, ప్రసాద్, ఆర్‌వీ రమణ పాల్గొన్నారు.

జగనన్న కోసం మేమంతా సిద్ధం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మరోసారి తెచ్చుకునేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని డిప్యూటీ సీఎం అంజద్‌బాషా అల్లుడు ఉమైర్ అన్నారు.

2వ డివిజన్ మారుతీనగర్, రాజారెడ్డి వీధుల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా అంజద్‌బాషాను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోరామచంద్రయ్య, బంగారు నాగయ్య, ఎస్. సుబ్బారెడ్డి, యువజన నగర అధ్యక్షుడు దేవిరెడ్డి ఆదిత్య, మునిశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమితోనే అభివృద్ధి సాధ్యం

కమలాపురం: ఇండియా కూటమితోనే అభివృద్ధి సాధ్యం అని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి చంద్ర, కాంగ్రెస్ నాయకులు చిలుక విజయ్ కుమార్ తెలిపారు. కమలాపురం పట్టణంలోని పలు కాలనీల్లో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇండియా కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులైన గాలి చంద్ర, షర్మిల ను గెలిపించడం ద్వారానే పేదవాడి ప్రభుత్వం అధికారంలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చేయగలిగిన హామీలతోనే మేనిఫెస్టో

- వైఎస్ జగన్ హామీలకు విశ్వసనీయత
- ఎగ్గొట్టేందుకే చంద్రబాబు అడ్డగోలు హామీలు
- మోసపూరిత హామీలు నమ్మే స్థితిలో ప్రజలు లేరు



వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో విడుదల చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్, డాక్టర్ దేశాయ్‌తిప్పారెడ్డి

మదనపల్లె : ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతో, చేయగలిగిన హామీలను పేర్కొంటూ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో రూపొందించారని ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్.దేశాయ్‌తిప్పారెడ్డి తెలిపారు. వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో విడుదలైన సందర్భంగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్.దేశాయ్‌తిప్పారెడ్డి కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి నిసార్‌అహ్మద్‌తో పాటుగా ఏపీఎండీసీ చైర్‌పర్సన్ షమీంఅస్లాం, మున్సిపల్ చైర్ పర్సన్ మనూజారెడ్డి, వైస్‌చైర్మన్ జింకాచలపతి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో కోసం వేయి కళ్లతో ప్రజలంతా ఎంతో ఆతృతగా, ఆసక్తిగా ఎదురుచూశారన్నారు. ప్రజల నమ్మకాన్ని, ఆశలను నిలబెట్టేలా, రాష్ట్రంలో మరింత మెరుగైన సంక్షేమం, అభివృద్ధి అందించేలా జగనన్న మేనిఫెస్టోను ప్రకటించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోందన్నారు. వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించేలా కాకుండా, ప్రజలకు ఏం చేస్తామో అదే చెప్పడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో అలవిగాని హామీలను గుప్పించి, తీరా అధికారంలోకి వచ్చాక వాటిని నెరవేర్చకుండా తప్పించుకు తిరిగే నైజం చంద్రబాబుది అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి వ్యక్తి కాదు శక్తి. చెప్పాడంటే..చేస్తాడంతే అనే నమ్మకం, విశ్వసనీయత ప్రజల్లో ఉంది కాబట్టే మళ్లీ మరోసారి పట్టం కట్టేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అమలుచేస్తుంటే..ఈ పథకాలతో రాష్ట్రాన్ని శ్రీలంక చేస్తారా ? అని ప్రశ్నించిన చంద్రబాబు ఇప్పుడు అంతకంటే ఎక్కువ పథకాలు తెస్తానని ఎలా చెప్తున్నారని ప్రశ్నించారు. మేనిఫెస్టో అంటే విశ్వసనీయత. మీ కుటుంబంలో మంచి జరిగితేనే తనకు ఓటువేయమని జగన్ అడగటం వెనుక ఎంతటి ఆత్మవిశ్వాసం ఉందో ప్రజలందరికీ తెలుసన్నారు. కార్యక్రమంలో సర్పంచులు ఆనందపార్థసారధి, బోర్‌వెల్‌మహేష్, నాయకులు డాక్టర్.ఏ.వి. సుబ్బారెడ్డి, నాగరాజురెడ్డి, కత్తిరాజు, తట్టినాగరాజరెడ్డి, కోటూరిఈశ్వర్, పాల్‌బాలాజీ, ఆర్టీఏ నూర్, రోలింగ్‌మల్లిక తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం



పెనగలూరు మండలం కొత్తపల్లి రామాలయంలో కల్యాణోత్సవ దృశ్యం



భారీ సంఖ్యలో హాజరైన భక్తులు

పెనగలూరు (ఓబులవారిపల్లె) : మండల కేంద్రమైన పెనగలూరు కొత్తపల్లిలో సీతారాముల కల్యాణ ఉత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పెనగలూరు మండల వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు బచ్చల నరసింహారెడ్డి, సుమతమ్మ దంపతులు ఈ కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. బ్యాండ్ వాయిద్యాల వేద పండితులు మంత్రోచ్ఛరణల మధ్య కల్యాణ క్రతువు జరిపారు. కల్యాణోత్సవానికి ఇంటి దగ్గర నుండి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను వేద పండితులతో కలసి శాస్త్రోక్తంగా రామాలయానికి తీసుకువచ్చారు. గ్రామ పురోహితుడు చెంచు సుబ్బనరసయ్య ఆధ్వయంలో కల్యాణోత్సవ కార్యక్రమం సాగింది. అనంతరం అన్నప్రసాదాలను భక్తులకు అందజేశారు. భక్తులు పెద్దసంఖ్యలో కల్యాణంలో పాల్గొన్నారు.

చిట్వేలిలో

చిట్వేలి : శ్రీరామ నవమి ఉత్సవాలలో భాగంగా ఆదివారం స్థానిక శింగనమల వీధిలోని కోదండరామస్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం అభిషేకాలు, పూజలు జరిపి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. సాయంత్రం ఆనందోత్సాహాల మధ్య గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కార్యనిర్వాహకులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రామోత్సవం

ఓబులవారిపల్లె : మండల కేంద్రంలోని రామాలయంలో శ్రీ సీతారాముల కల్యాణాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉత్సవ మూర్తులను రథంలో కొలువుదీర్చి మేళతాళాల మధ్య గ్రామోత్సవంలో భాగంగా గ్రామంలో ఊరేగించారు. గ్రామోత్సవం వెంట బాణసంచాలు పేల్చుతూ, మహిళలు మొక్కులు చెల్లించుకుంటూ వైభవంగా జరిపారు. అనంతరం పూజారులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం రామాలయం వద్ద దాతలు సహకారంతో అన్నదానం ఏర్పాటు చేశారు.



చిట్వేలి : కోదండరామాలయంలో కల్యాణోత్సవం దృశ్యం

క్లుప్తంగా

క్షయవ్యాధికి ఉచిత టీకాలు

కలకడ : క్షయవ్యాధికి ఉచిత టీకాలు అందిస్తున్నట్లు ఎర్రకోటపల్లె పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కిషోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఎర్రకోటపల్లె పీహెచ్‌సీలో సమావేశం ఏర్పాటు చేసి చేసిన గళ్లపరీక్షలు, నిర్ధారించిన కేసులు, అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జవహర్ బాబు, ఎంపీహెచ్‌ఈఓ జయరామయ్య, సూపర్‌వైజర్లు వెంకటేశ్వరరావు, సుబ్బరత్నమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

భక్తితోనే ముక్తికి మార్గం

కలకడ : భక్తి తోనే ముక్తికి మార్గమని, భగవంతుని స్మరించడం, మంచిమార్గంలో ముందుకు సాగడం వ్యక్తుల అభిమతంగా సాగాలని త్రికూటం సారథిస్వామి, ఎంపీపీ శ్రీదేవి అన్నారు. ఆదివారం మండలంలోని గంగాపురం పంచాయతీ షేర్‌ఖాన్‌వంక వడ్డిపల్లి లో నూతనంగా నిర్మించిన శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి ఆలయంలో నూతన విగ్రహాల ప్రతిష్ట మహోత్సవంలో వారు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

నూతన నియామకం

రాయచోటి అర్బన్ : రాయచోటి పట్టణ వైఎస్ఆర్‌సీపీ మైనార్టీ సెల్ అధ్యక్షుడుగా నవాజ్‌క్రిష్‌ను నియమించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ఆయనకు నియామక ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా నవాజ్‌క్రిష్ మాట్లాడుతూ తన నియా మకానికి కృషి చేసిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీ మిధున్ రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నేతలు బేపారి మహమ్మద్‌ఖాన్, కె.హబీబు ల్లాఖాన్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

వైఎస్సార్‌సీపీతోనే ముస్లింల సంక్షేమం



రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ బాజీని సన్మానిస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

కలికిరి: రాష్ట్రంలో ముస్లిం మైనార్టీల సంక్షేమం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ బాజీ అన్నారు. కలికిరిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ప్రజల మధ్య మత చిచ్చు పెట్టి అధికారంలోకి రావాలని చూస్తోందన్నారు. ముస్లిం మైనార్టీలతో పాటు రాష్ట్ర ప్రజలు కూటమికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ నూర్జహాన్, మాసూం రఫీ, ఎంఎ హనీఫ్, అల్తాఫ్, ఖాదర్, రహంతుల్లా, మహమ్మద్, అన్వర్, నసీరుద్దీన్, రహీం, హర్ష, దావూద్ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకిపురం: ఈ ఎన్నికలు ఆంధ్ర రాష్ట్రంలో ధర్మానికి, అధర్మానికి మధ్య జరుగుతున్న యుద్ధమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ బాజీ అన్నారు. ఆదివారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డితో కలసి ఆయన విలేకరులతో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ మైనార్టీలకు 7 ఎమ్మెల్యే సీట్లు ఇస్తే చంద్రబాబు కేవలం మూడు సీట్లకు మాత్రమే మైనార్టీలను పరిమితం చేశారన్నారు. అనంతరం ఎస్ఎస్ బాజీని ఎమ్మెల్యే చింతల సన్మానించారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన నాయకులు

కేవీపల్లె : మండలంలోని గోరంట్లపల్లె పంచాయతీ బెస్తపల్లె, కోటవారిపల్లెకు చెందిన పలువురు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆదివారం పీలేరు, కేవీపల్లె మండలాల పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో భూదేవ, అర్జున, రామాంజులు, నాగార్జున, వెంకటరమణ, వెంకటేశు, కృష్ణయ్య, జయరామ్, భాస్కర, రెడ్డెప్ప ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నాగేశ్వర, పార్టీ నాయకులు పి. ద్వారకనాథరెడ్డి, పెద్దసిద్ధయ్య, వెంకటరమణారెడ్డి, సహదేవరెడ్డి, పద్మనాభరెడ్డి, గుణశేఖర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రామాపురం : మండలంలోని నీలకంఠ్రావుపేట గ్రామం గాండ్లపల్లెకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు ఆవుల రమణయ్యకు ఆదివారం వైఎస్సార్‌సీపీ కండువాను కప్పి మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ఐదేళ్లలో జగనన్న చేసిన సుపరిపాలన మెచ్చి, స్థానికంగా గడికోట శ్రీకాంత్ రెడ్డి నాయకత్వం, పరిపాలన మెచ్చి వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నిలవడానికి పార్టీతీర్థం పుచ్చుకున్నట్లు రమణయ్య తెలిపారు.

కలకడ : మండలంలోని కోన గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు ఆరమూర సుబ్రమణ్యం వైఎస్సార్ సీపీలో చేరారు. ఆదివారం పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కోన గ్రామంలో సుబ్రమణ్యం కు పార్టీ కండువా కప్పి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్‌రెడ్డి, శివారెడ్డి, హరినాథరెడ్డి, అన్నయ్య, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాయచోటి.. అభివృద్ధి దివిటీ

సాక్షి గ్రౌండ్ రిపోర్ట్

కరువుకు నిలయంగా.. అభివృద్ధికి దూరంగా ఉన్న రాయచోటి ఇప్పుడు కొత్త అందాలను సంతరించుకుంది. వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం వచ్చాక అభివృద్ధిలో దూసుకుపోతోంది. వంద పడకల ఆసుపత్రి, రహదారుల విస్తరణ, నగరవనం, పార్కుల నిర్మాణాలు, బస్టాండ్ విస్తరణ.. డీఎస్పీ, ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్లకు పక్కా భవన నిర్మాణాలు.. స్టేట్ గెస్ట్ హౌస్.. ఇలా సర్వాంగసుందరంగా రూపుదిద్దుకుంది.

రాయచోటి : రాయచోటి ప్రాంతం ఇప్పుడు అభివృద్ధిలో దూసుకుపోతోంది. వైఎస్ఆర్‌సీపీ ప్రభు త్వం వచ్చాక కొత్త అందాలను సంతరించుకుంది. మూడు సంవత్సరాల కిందట అన్నమయ్య జిల్లా కేంద్రంగా రూపాంతరం చెందిన రాయచోటి అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా పయనం సాగిస్తోంది.

– ఉన్నత విద్యను సామాన్యులకు అందుబాటులోకి తెచ్చేలా బాలికల జూనియర్, డిగ్రీ కళాశాల ఏర్పాటు, పీజీ కళాశాలను ప్రభుత్వం మంజూరు చేసింది. కేంద్రీయ విద్యాలయం కూడా త్వరలోనే మంజూరు కానుంది. క్రీడా ప్రాంగణాలు, ఆరోగ్య పరంగా ఆసుపత్రి నిర్మాణం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు, పార్కుల నిర్మాణం, రహదారుల విస్తరణ, కూడళ్ల ఆధునీకరణ, పోలీస్, రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, వ్యవసాయం, తాగునీరు అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధపెట్టి రాయచోటిని అగ్రగామిగా తీర్చిదిద్దుతోంది. ఇప్పటికే జిల్లా కేంద్రానికి అనువుగా ఉండేలా అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి.

రాయచోటికి చేరువగా కృష్ణా జలాలు:
ఎన్నో దశాబ్దాలుగా హామీలకే పరిమితమైన కృష్ణా జలాలు త్వరలోనే రాయచోటికి చేరువ కానున్నాయి. గతంలో అనంతపురం మీదుగా తంబళ్లపల్లె నియోజకవర్గం పెద్దమండెం నుంచి రాయచోటికి వచ్చేలా కాలువలను తవ్వారు. వీటివల్ల తగినంతగా ఉపయోగముండదని భావించిన ప్రభుత్వం గండికోట రిజర్వాయర్ నుంచి ఎత్తిపోతల ద్వారా అన్నమయ్య జిల్లాకు అందివ్వాలని నిర్ణయించింది. వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించింది. ఎత్తిపోతల పథకం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే 70 శాతంకు పైగా పనులను పూర్తి చేశారు.

టీటీడీ కళ్యాణ మండపం:
పట్టణ పరిధిలోని చిత్తూరు రహదారికి ఆనుకొని నిర్మించిన టీటీడీ కళ్యాణ మండపం శుభ కార్యాల నిర్వహణకు తోడైంది. ఇది ఎంతో ఉపయోగంగా ఉందని ప్రజలు అంటున్నారు.





రాయచోటిలో నిర్మించిన వంద పడకల ఆసుపత్రి భవనాలు

సొంత భవన సొగసు



రోజు రోజుకు పెరుగుతున్న పట్టణ అవసరాల రీత్యా ప్రభుత్వం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్, డీఎస్పీ కార్యాలయాన్ని మంజూరు చేసింది. దీంతో పాటు వాటికి ప్రత్యేక నిధులను కేటాయించి అధునాతన భవనాలను నిర్మింపచేశారు.

– అలాగే రెవెన్యూ డివిజన్ కార్యాలయం మంజూరు చేశారు.

స్టేట్ గెస్ట్‌హౌస్ నిర్మాణం:
జిల్లా కేంద్రానికి అనుగుణంగా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులకు అనువుగా ఉండేలా స్టేట్ గెస్ట్‌హౌస్ నిర్మాణం శరవేగంగా జరుపుకుంది.

బస్టాండ్‌కు కొత్తరూపు



ఇరుకుమయంగా ఉన్న రాయచోటి ఆర్టీసీ బస్టాండ్‌ను ప్రభుత్వం విస్తరించి ప్రయాణీకులకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని కల్పించింది. రెవెన్యూ శాఖ పరిధిలో ఉన్న ఎకరం స్థలాన్ని ఆర్టీసీకి బదిలీ చేయించి రూ.2.5 కోట్లతో బస్టాండు విస్తరణతో పాటు ఆధునీకరణ చేయించారు. ఇప్పుడు ఇది ప్రజలకు సౌకర్యంగా ఉంది.

రాయచోటి మున్సిపల్ కార్యాలయం ఆవరణ పరిధిలో రూ.3 కోట్లతో ఆధునిక వసతులతో సభా భవనం నిర్మించారు. అలాగే ప్రాంగణంలో పార్కు, ప్రహరీ ఏర్పాటు చేశారు.

క్రీడలకు ప్రాధాన్యం



అన్నమయ్య జిల్లాలో ఉన్నత విద్య, క్రీడల లక్ష్యంగా కళాశాలలు, క్రీడా మైదానాల నిర్మాణాలు జరిగాయి. రాయచోటిలో ఒకటి నుంచి పీజీ వరకు ఒకే ప్రాంగంలో బాలికలు 1వ తరగతి నుంచి ఇంటర్, డిగ్రీ వరకు చదువుకునేలా ప్రభుత్వం కళాశాలలను ఏర్పాటు చేసింది. సమీపంలోనే పీజీ కేంద్రం మంజూరు చేసింది. నాడు – నేడు ద్వారా పాత భవనాల స్థానంలో అధునాతన వసతులతో ప్రభుత్వ విద్యాలయాలను తీర్చిదిద్దారు. క్రీడా ప్రాంగణాలు, స్టేడియంల నిర్మాణాలు పూర్తయ్యాయి. రాయచోటి సమీపంలో క్రికెట్ మైదానాన్ని నిర్మించారు.

నగర వనం, పార్కులతో కొత్తకళ

రాయచోటి పట్టణ పరిధిలో 80 ఎకరాలలో నగరవనం నిర్మాణం అభివృద్ధికి దిక్సూచిలా మారింది. అలాగే పట్టణ పరిధిలో మున్సిపల్ పార్కుల ఏర్పాటు, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్, చిన్నపిల్లల పార్క్‌ల నిర్మాణాలు హైలెట్‌గా నిలిచాయి. వీటితో పాటు భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులు జరుగుతుండగా, వెలిగల్లు ప్రాజెక్టు నుంచి రాయచోటి పట్టణానికి రూ. వంద కోట్లతో అదనపు పైపులైన్ నిర్మాణ పనులు జరుగుతున్నా యి.

– కలెక్టర్ కార్యాలయం సముదాయం నిర్మాణానికి ప్రభుత్వం వంద కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసి నిర్మాణానికి టెండర్లను పిలవడం జరిగింది. గ్రామీణ పల్లెలను ప్రధాన రహదారులతో కలుపుతూ తారురోడ్ల నిర్మాణాలు రవాణా సౌకర్యాలకు అనువుగా మారాయి.



అందాలొలికిస్తున్న నగరవనం

రహదారుల విస్తరణ



రాయచోటి పట్టణంలో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రహదారులకు జగనన్న ప్రభుత్వం రాకతో మోక్షం లభించింది. రూ.3 కోట్లతో గున్నికుంట్ల రోడ్డు విస్తరణ చేశారు. పట్టణంలోని జాతీయ రహదారి నుంచి రింగ్ రోడ్డులోని గున్నికుంట్ల క్రాస్ రోడ్డు వరకు నిర్మించిన రహదారి పాదచారులకు వాకింగ్ ట్రాక్, లైట్ల ఏర్పాటుతో ఆ ప్రాంతం చూడదగ్గ ప్రాంతంగా తయారైంది. మరో రూ.5 కోట్లతో పట్టణంలో సిమెంట్ రోడ్ల నిర్మాణం పూర్తయింది.

– రూ.17 కోట్లతో పట్టణంలోని చిత్తూరు–కడప జాతీయ రహదారిలో ఉన్న ఠాణా సర్కిల్‌నుంచి రాజంపేట మార్గంలోని రింగ్ రోడ్డు వరకు నాలుగు రహదారులతో రోడ్డు విస్తరణ, లైట్లు ఏర్పాటు కారణంగా ఆ ప్రాంతం వాహనదారులకు స్వర్గధామంగా తయారైంది. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిని నాలుగు వరుసల రహదారిగా నిర్మించడం అభివృద్ధికి నిదర్శనంగా నిలిచింది.

నెరవేరిన పేదల సొంతింటి కల

రాయచోటి పట్టణ పరిధిలోని నారాయణరెడ్డిగారిపల్లె, శిబ్యాల సమీపాలలో నిర్మిస్తున్న జగనన్న కాలనీలలో పది వేల గృహాలను నిర్మించడం హైలెట్‌గా మారింది. ఆ ప్రాంతాలలో విద్యుత్‌లైన్ల ఏర్పాటు, తాగునీటి వసతి కల్పనతో ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఇలా జగనన్న ప్రభుత్వం వచ్చిన తర్వాత చేపట్టిన వాటిలో కొన్ని ప్రధానమైనవిగా ఉండగా మరెన్నో జిల్లా కార్యాలయాల పక్కా భవనాల నిర్మాణాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుండటం విశేషం.

ఆరోగ్యానికి పెద్దపీట

రాయచోటిలో కొన్ని దశాబ్దాలుగా ఎన్నికల హామీకే పరిమితమైన వంద పడకల ఆసుపత్రితో పాటు ప్రతి గ్రామంలో ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందిస్తోంది. రాయచోటి పట్టణ నడిబొడ్డున రూ. 23 కోట్లతో అత్యాధునిక వసతులతో కూడిన భవన సముదాయాన్ని నిర్మించి వంద పడకలను అందుబాటులోకి తెచ్చారు.

సచివాలయ వ్యవస్థతో..

రాయచోటి పట్టణ పరిధిలో 25 సచివాలయాలు, నాలుగు హెల్త్ క్లినిక్‌లు ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నాయి. రూరల్ పరిధిలో పది సచివాలయాలు, 10 రైతు భరోసా కేంద్రాలు, 9 ప్రాథమిక హెల్త్ క్లినిక్‌లు అందుబాటులో ఉన్నాయి.

హోరెత్తిన వైఎస్ఆర్‌సీపీ ప్రచారం

రామాపురం : సంక్షేమం, అభివృద్ధి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని రాయచోటి శాసనసభ్యులు శ్రీకాంత్‌రెడ్డి, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి రమేష్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని రాచపల్లి గ్రామంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరెడ్డి అధ్యక్షతన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మేనిఫెస్టో పూర్తిస్థాయిలో నెరవేర్చిన ఏకైక వ్యక్తి సీఎం జగన్ అని కొనియాడారు. చంద్రబాబు మాదిరి మోసపూరిత మాటలు చెప్పడం జగన్‌కు చేత కాదన్నారు. జగన్ చేసిన అభివృద్ధి దేశంలో ఏ నాయకుడు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ జనార్ధన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నాగసుబ్బారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, జెడ్పీటీసీ వెంకటరమణ, సింగల్ విండో అధ్యక్షుడు పెద్దిరెడ్డి, మండల సర్పంచ్ అధ్యక్షుడు నాగభూషన్ రెడ్డి, యువ నాయకులు పవన్‌కుమార్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, వెంకట్రామిరెడ్డి, చలమారెడ్డి, మల్లేష్ రెడ్డి, సుబ్బారెడ్డి, ఏసీఎస్ కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, రామాంజనేయులు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, ప్రవీన్‌కుమార్‌రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కేవీపల్లెలో..

కేవీపల్లె : వైఎస్సార్‌సీపీతోనే అన్ని వర్గాల అభివృద్ధి చెందుతున్నట్లు రాష్ట్ర మైనారిటీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ అన్నారు. ఆదివారం మండలంలోని గర్నిమిట్ట, మిరియాలవాండ్లపల్లె, నూతనకాల్వలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడంతోపాటు మరెన్నో కొత్త పథకాలు తీసుకొచ్చారని తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని వందశాతం అమలు చేసే విధంగా ఈ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేయడం అభినందనీయమన్నారు. ముస్లిం మైనారిటీలకు వైఎస్సార్‌సీపీలో సముచిత స్థానం కల్పించారని చెప్పారు. మతతత్వ పార్టీలను ముస్లింలంతా ఏకమై తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఎంపీ మిధున్‌రెడ్డిని, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, జెడ్పీటీసీ గజ్జెల శృతి, నాయకులు గజ్జెల శీన్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, యర్రమరెడ్డి, గౌస్‌బాషా, ముబారక్, సైపుల్లాఖాన్, అస్లాం పాల్గొన్నారు.



రామాపురం: రాచపల్లెలో ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి



కేవీపల్లె: ఎన్నికల ప్రచారంతో మైనారిటీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్



గాలివీడు : పందికుంట తాండాలో ఎన్నికల ప్రచారంలో మండల ఇన్‌చార్జ్ సుదీప్‌రెడ్డి



చిన్నమండెం: ఇంటింటా ఎన్నికల ప్రచారంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు



పీలేరు రూరల్ : ఎన్నికల ప్రచారం చేస్తున్న పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, జి.వి. శ్రీనాథరెడ్డి



వాల్మీకిపురం: కరపత్రాలను పంపిణీ చేసి ఓట్లు అభ్యర్థిస్తున్న చింతల సాయిక్రిష్ణారెడ్డి

చిన్నమండెంలో ..

చిన్నమండెం : మండల కేంద్రంలోని చావిడికుంట, దర్గా కాలనీలలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్నను మరోమారు ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే వైఎస్ఆర్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు మిథున్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డిలకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను వారు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఏజాస్‌ఆలీఖాన్, సర్పంచ్ నజీర్‌అహమ్మద్, ఎంపీటీసీ రమేష్, వెంకటప్పనాయుడు, మాజీ సర్పంచ్ సలీం, మండల జేసీఎస్ కన్వీనర్ చుక్క అంజనప్ప, కోఆప్షన్ మెంబర్ గౌస్‌సాబ్, నాయకులు సాదిక్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

హ్యాట్రిక్ విజయాన్ని అందించండి

పీలేరు రూరల్ : ఎన్నికల్లో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలకు హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని పీలేరు, కేవీపల్లె మండలాల పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రేగళ్లు పంచాయతీలో నగిరి, బోయపల్లె, జలాల్‌బాబ్‌పల్లె, హరిజనవాడ, చిచ్చిలివారిపల్లె, కూరిపర్తివారిపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను రెండోసారి ముఖ్యమంత్రిని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, సర్పంచ్ ఉమాదేవి, ఎంపీటీసీ సుహాసిని, నాయకులు అశోక్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, నారే నాగరాజ, మోహన్‌రెడ్డి, సిద్ధారెడ్డి, బాలకృష్ణ, లక్ష్మురెడ్డి, దేవేంద్ర రెడ్డి, సర్దార్, ముబారక్, మల్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమంలో దేశానికే మన రాష్ట్రం ఆదర్శం

వాల్మీకిపురం: సంక్షేమ పథకాల అమలులో ముఖ్యమంత్రి జగనన్న దేశానికే ఆదర్శంగా నిలిచారని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తనయుడు చింతల సాయిక్రిష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మూగలమర్రి పంచాయతీలో ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచిపెట్టి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో పారదర్శకంగా అర్హులందరికీ పథకాలు అందుతున్నాయన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్, నాయకులు యోగేంద్ర రెడ్డి, బాబు రెడ్డి, రెడ్డిశేఖర్ రెడ్డి, కిరణ్ కుమార్‌రెడ్డి, మాధవ రెడ్డి, గురుమూర్తి, స్వామి రెడ్డి, కుమార స్వామిరెడ్డి, రవి, షాహెద్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

రాయచోటి అర్బన్ : వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు గడికోట శ్రీకాంత్‌రెడ్డి, మిధున్‌రెడ్డిలను గెలిపించాలని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సతీమణి శివలలిత కోరారు. ఆదివారం పట్టణంలోని 20, 21వ వార్డులలో ఆమె స్టేట్ సివిల్ సప్లయ్స్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ ఛిల్లీస్ ఫయాజ్‌బాష, కౌన్సిలర్లు, వైఎస్ఆర్‌సీపీ నేతలతో ఇంటింటి ప్రచారం చేశారు. డిష్ రెడ్డెన్న వీధి, సాయిరామ్ వీధి, టెంకాయ చెట్టు వీధి, నేషనల్ హైస్కూల్ వీధి, సింగపూర్ వీధి, ముస్తఫా మసీదు వీధి, కాక తీయ కళాశాల వీధి, బాలాజీనగర్, ఎన్‌జీఓ కాలనీ, అబ్దుల్‌కలాం వీధి, హనుమాన్‌వీధిలలో ఆమె ప్రచారం చేపట్టారు. ఫ్యాను గుర్తుకు ఓట్లువేసి వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలంటూ కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌ఛైర్మన్ తబ్రేజ్‌ఖాన్, కౌన్సిలర్ వెంకట నరసింహారెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నేతలు రవిరాజు, పఠాన్ ఇంతియాజ్, ఆనంద్‌రెడ్డి, రవీన్‌కేఫ్ మహేశ్వరరెడ్డి, ఆసద్, మాదవరం రమేష్‌రెడ్డి, సైకం రమేష్‌రెడ్డి, హరినాథరెడ్డి, పాదలపల్లె గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమం

గాలివీడు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం సాధ్యమని వైఎస్ఆర్‌సీపీ మండల ఇన్‌చార్జ్ సుదీప్‌రెడ్డి అన్నారు. ఆదివారం తూముకుంట , కొర్లకుంట, పందికుంట గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని మండల, గ్రామస్థాయి నాయకులతో కలిసి నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిలను అత్యధిక ఓట్లతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ జల్లా పద్మావతమ్మ, వైస్ ఎంపీపీ యదుభూషన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుమ్మా అమర్‌నాథరెడ్డి, సర్పంచ్‌లు ఉమాపతిరెడ్డి, హనుమాన్ నాయక్, బాబాపక్రుద్దీన్, ఉమా ప్రభాకర్, ఎంపీటీసీలు నవాజ్ అలీ, చంద్రప్రకాష్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, సచివాలయం కన్వీనర్లు ఆంజనేయులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

వాల్మీకిపురం: ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డిలు అత్యధిక మెజార్టీతో గెలవాలని క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సీఎం వైఎస్ జగన్ రెండవ సారి ముఖ్యమంత్రి అయి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి వైపు నడిపించాలని క్రైస్తవులు ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో సెక్రటరీ జోసెఫ్, కమిటీ సభ్యులు ప్రభువరణ్, రవి, ఆనంద, క్రైస్తవులు పాల్గొన్నారు.

హామీలన్నీ నెరవేర్చిన ఘనత జగనన్నదే

లక్కిరెడ్డిపల్లి: ఎన్నికలకు ముందు పాదయాత్రలో ఇచ్చిన హామీలను 99శాతం నెరవేర్చి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా చోటు సంపాదించుకున్న జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి, అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని లక్కిరెడ్డిపల్లి-2 పంచాయతీ పరిధిలోని చింతకుంటవాండ్లపల్లె, గంగనపల్లె, అప్పకొండయ్యగారిపల్లె, ఉత్తరమెట్ట హరిజనవాడలలో స్థానిక సర్పంచ్ కాలాడి జనార్దన్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు రమణమ్మ, కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్‌లతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థి గడికోట శ్రీకాంత్ రెడ్డిని, రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం ఆర్. రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న మాట ఇచ్చాడంటే అమలు చేసి తీరుతాడు అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేశారన్నారు. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరేలా మేనిఫెస్టోను జగనన్న ప్రకటించారన్నారు. చంద్రబాబు మోసపూరిత హామీలను గుప్పించి ఎన్నికల్లో గెలవాలనుకోవడం కుదరదన్నారు. మళ్లీ జగనన్నకే పట్టం కట్టడానికి ప్రజలు సిద్ధమయ్యారన్నారు.

– ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా యువజన అధ్యక్షులు సమరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ కాలాడి ప్రభాకర్ రెడ్డి, సింగల్ విండో ప్రెసిడెంట్‌లు ఎర్రంరెడ్డి, సిద్దక రామచంద్రారెడ్డి, ఎంపీసీటీ సభ్యులు పోలిరెడ్డి సుబ్బారెడ్డి, లక్ష్మీనారాయణ, జగన్ మోహన్ రెడ్డి, శంకర్ నాయుడు, మాజీ ఛైర్మన్ నరసింహారెడ్డి, వెంకటనారాయణ, సిద్దక నాగిరెడ్డి, కేశవరెడ్డి, జనార్దన్ రెడ్డి, రమణయ్య, రెడ్డయ్య, మాజీ ఎంపీటీసీలు రాజేంద్ర నాథ్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, శివారెడ్డి, ఉప సర్పంచ్ వేమిరెడ్డి, రాజారెడ్డి, నాయకులు రవిరెడ్డి, కాలాడి వినయ్ కుమార్ రెడ్డి, మెంబర్‌లు కాజా, వరుణ్‌కుమార్, బసయ్య, శ్రీనివాసులు, బీసీ నాయకులు విజయభాస్కర్, రవి, మైనార్టీ నాయకులు చాన్ బాష, మహమ్మద్ రఫీ(గోరా), మాజీ కో-ఆప్షన్ సభ్యులు అజంతుల్లా, సాహెబ్, మక్బుద్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి, మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి